బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బీరం పరామర్శ

మృతురాలికు టుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, మార్చి 28: మండలంలోని రేమద్దులకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రంగాపురం శివారెడ్డి సతీమణి స్వప్నారెడ్డి(34) గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు వెంకటయ్య నాయుడు, ప్రసాద్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వీరసాగర్, యాదగిరి ఆచారి, నవీన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు

రైతులతో మాట్లాడుతున్న టీఎస్ఆ యిల్‌ఫెడ్‌కన్సల్టెంట్ రాజశేఖర్‌రెడ్డి

ధరూరు, మార్చి 28 : ఆయిల్ పాం సాగుతో రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని టీఎస్ ఆయిల్‌ఫెడ్ టెక్నికల్ కన్సల్టెంట్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దోర్నాల, అల్వాల్‌పాడు, కోతులగిద్ద, నీలహళ్లి గ్రామాల్లో ఆయిల్‌పాం సాగును గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయిల్‌పాం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ ఆయిల్‌ఫెడ్ ఇన్‌చార్జి వెంకటేశ్, మండల ఫీల్డ్ ఆఫీసర్ శివ, రైతులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా మందుల నిల్వ

- సూగూరులో ఆర్ఎంపీపై కేసు నమోదు

స్వాధీనంచేసు కున్నమ ందులతో డ్రగ్‌ఇ న్‌స్పెక్టర్లు

పెబ్బేరు, మార్చి 28 : ఎలాంటి లైసెన్స్ లేకుండా అల్లోపతి మందులు నిల్వ ఉంచినందుకు పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో ఆర్ఎంపీ శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తెలిపారు. గురువారం జిల్లాలో తనిఖీలో భాగంగా సూగూరుకు వెళ్లగా డ్రగ్ లైసెన్స్ లేకుండా 35 రకాల మందులను తన వద్ద ఉంచుకున్నందుకు.. అతనిపై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 సెక్షన్ 18(ఇ) ప్రకారం చర్యలు తీసుకున్నట్లు వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఎ.రష్మీ, ఎస్‌కే రబియా తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

వైద్యాధికారికి సమ్మె నోటీసుఅం దజేస్తున్న నాయకులు,కా ర్మికులు

ఆత్మకూరు, మార్చి 28 : పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేశ్ డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో దవాఖాన ఎదుట ఆందోళన నిర్వహించారు. కార్మికులతో కలిసి తమ సమస్యలను వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వైద్య విధాన పరిషత్ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్ కార్మికులందరూ ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు చెప్పారు. ఏడునెలలుగా వేతన బడ్జెట్ విడుదల చేయకపోవడంతో అనేక మంది కార్మికులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికుల వేతనాల్లో పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల్లో కూడా ఏజెన్సీ నిర్వాహకులు భారీ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపించి కార్మికులకు న్యాయం చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోరింగ్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ నేత భరత్, మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రఘు, దవాఖాన కార్మికులు సత్తార్, మోహినోద్దిన్, శ్రీకాంత్, అరుణ్, నాగమ్మ, పార్వతమ్మ, బాలకిష్టమ్మ, తిరుపతమ్మ, చెన్నమ్మ, శైలజ, మన్నెమ్మ, బాలకిష్టమ్మ పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

అయిజ, మార్చి 28: పట్టణంతోపాటు మండలంలోని ఉత్తనూర్‌లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. గురువారం ఆరు పరీక్ష కేంద్రాల్లో బయోసైన్స్ పరీక్ష నిర్వహించారు. 986 మంది విద్యార్థులకు గానూ 11మంది గైర్హాజరు కాగా, 975 మంది హాజరైనట్లు ఎంఈవో నర్సింహులు తెలిపారు. ఒకేషనల్ కోర్సుల పరీక్షలు మినహా ఈనెల 30తో పది పరీక్షలు ముగుస్తాయనిఆ యన తెలిపారు.

కొనసాగుతున్న పరీక్షలు

వనపర్తి టౌన్, మార్చి 28 : జిల్లావ్యాప్తంగా పది పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం జరిగిన పరీక్షలో 90.20 శాతం విద్యార్థులు హాజరైనట్లు అధికారులు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 6,957 మంది విద్యార్థులకు గానూ 6,930 మంది హాజరు కాగా 27మంది గైర్హాజరైనట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు డీఈవో తెలిపారు.

గట్టు మండలంలో..

గట్టు, మార్చి 28 : పదో తరగతి పరీక్షలో భాగంగా గురువారం బయాలజీ పరీక్ష నిర్వహించారు. స్థానిక జెడ్పీహైస్కూల్, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల, మాచర్ల జెడ్పీహైస్కూల్ పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయి. కాగా 30వ తేదీ శనివారం నిర్వహించే సాంఘికశాస్త్రంతో పరీక్షలు ముగియనున్నాయి.

రేవల్లిలో చలివేంద్రం ఏర్పాటు

తాసీల్దార్ కార్యాలయంవద్ద చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసిన తాసీల్దార్‌ల క్ష్మీదేవి

గోపాల్‌పేట, మార్చి 28 : రేవల్లి మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో తాసీల్దార్ లక్ష్మీదేవి గురువారం చలివేంద్రం ఏర్పాటు చేయించారు. ముందుగా ఆమె చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండలకేంద్రానికి వచ్చే గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. చల్లని నీటిని అందించేందుకు కొత్త కుండలు ఏర్పాటు చేసి ప్రతి రోజూ మంచి నీళ్లు నింపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాసీల్దార్, రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నడిగడ్డలో వందశాతం పోలింగ్

- జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక
- ఓటింగ్‌స రళినిపరి శీలించినఅద నపుక లెక్టర్లు

ఓటుహక్కునువిని యోగించుకున్నఆ త్మకూరు ప్రజాప్రతినిధులు

ఓటు వేసేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా

గద్వాల, మార్చి 28 : గద్వాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రంలో 225 మంది ప్రజాప్రతినిధులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. పోలింగ్ ఉదయం 8గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు కొనసాగగా వందశాతం నమోదైనట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, బీఆర్ఎస్ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలతో కలిసొచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు పరిశీలించారు.

వనపర్తిలోనూ..

వనపర్తి, మార్చి 28 (నమస్తే తెలంగాణ) : మహబూబ్‌నగర్ స్థానికసంస్థల ఉప ఎన్నికల్లో వనపర్తి జిల్లా నుంచి వందశాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డితోపాటు మిగిలిన 218మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఖిల్లా మండలంలో..

ఖిల్లాఘణపురం, మార్చి 28 : ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో మండలం నుంచి 12 మంది ఎంపీటీసీలు, ఒక జెడ్పీటీసీ ఓటింగ్‌లో పాల్గొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎంపీపీ కృష్ణానాయక్ ఓటింగ్‌లో పాల్గొని ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఆత్మకూరు మండల ప్రజాప్రతినిధులు

ఆత్మకూరు, మార్చి 28 : ఎమ్మెల్సీ ఉపఎన్నికల భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఆత్మకూరు ప్రజాప్రతినిధులు గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం నుంచి మొత్తం 18మంది ఓట్లు వేశారు. ఏడుగురు ఎంపీటీసీలు, 10మంది కౌన్సిలర్లు, ఒక జెడ్పీటీసీ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ తరువాత కౌన్సిలర్లు కేరళ విహారయాత్రకు బయలుదేరారు

ఓటేసిన ప్రజాప్రతినిధులు

అయిజ, మార్చి 28: అయిజ మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు ఓటుహక్కును వినియోగించుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటింగ్‌లో పాల్గొని ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఆయా పార్టీలు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలకు వెళ్లిన ప్రజా ప్రతినిధులు నేరుగా జిల్లా కేంద్రానికి చేరుకుని ఓటుహక్కును వినియోగించుకున్నారు. మున్సిపాలిటీలో 20 మంది కౌన్సిలర్లు, 15మంది ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఓటుహక్కునువిని యోగించుకుంటున్నప్రజాప్రతినిధులు

గద్వాలలో ఓటేసేందుకు వెళ్తున్న మహిళా ప్రతినిధులు

గద్వాలలోఓ టుహక్కునువిని యోగించుకునేందుకువేచి ఉ న్నమ హిళా ప్రజాప్రతినిధులు

పోలీసులపై నమ్మకాన్ని పెంచుతాం

- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

వడ్డేపల్లి, మార్చి 28: బాధితులకు న్యాయం చేసేందుకు ప్రతి పోలీస్ సిద్ధంగా ఉండాలని, పోలీసులపై నమ్మకం పెంచాలని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. శాంతినగర్ స్టేషన్‌ను ఎస్పీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన, పెండింగ్ కేసులను పరిశీలించి మాట్లాడారు. గతంలో నమోదైన కేసుల్లో యూఐలో ఉన్న వాటి వివరాలను పరిశీలించి వారికి సంబంధించిన సాక్ష్యాధారాలను సేకరించి పకడ్బందీగా విచారణ పూర్తిచేసి ఫైనలైజ్ చేయాలని సూచించారు. కోర్టుల్లో చార్జిషీట్ వేసిన కేసుల్లో వెంటనే సీసీ నెంబర్లు పొందాలని, కేసులు ఛేదించడంలో మంచి ఎఫర్ట్ పెట్టాలని, ప్రాపర్టీ కేసులలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, సీసీ కెమెరాలను వెంటనే పునరుద్ధరించాలని, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఆయా కేసుల్లో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ పెండింగ్ లేకుండా చూడాలని, వెంటనే రిపోర్టులు తెప్పించుకొని కోర్టులో చార్జిషీటు వేయాలన్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాల జరుగకుండా చూసుకోవాలని, డయల్ 100 కాల్ రాగానే ఘటనాస్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. బ్లూకోల్ట్స్ పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని, కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది వద్ద ఉండాలన్నారు. శాంతినగర్‌లో ట్రాఫిక్ సమస్యలను స్వయంగా పరిశీలించి సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును అన్‌లైన్లో ఎంట్రీ చేసి తీసుకున్న చర్యలను బాధితులకు తెలియజేయాలని ఆదేశించారు. అనంతరం బాధితుల నుంచి 13 ఫిర్యాదులను స్వీకరించి స్వయంగా వారితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఫిర్యాదుల్లో భూవివాదాలు, చీటింగ్, చిట్‌ఫండ్ మోసాలు, భర్తల వేధింపులు, మిస్సింగ్, ప్లాటు కబ్జా, పోలీసు వేధింపులు తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి కేసును పదిరోజుల్లో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రత్నం, ఎస్సై సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మార్చి 28 : తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ గురువారం ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ, గిరిజన, మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల సంస్థ ఆధ్వర్యంలో టీజీఆర్‌డీసీసెట్ 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. ఏప్రిల్ 12న చివరి తేదీ అని 28న ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు.

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలి

అయిజ, మార్చి 28: పట్టణ ప్రజలు ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సత్యబాబు సూచించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ సత్యబాబు ఆస్తిపన్ను వసూళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో మేనేజర్ రాజేశ్‌కుమార్, రెవెన్యూ, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యదర్శులకు సన్మానం

పాన్‌గల్, మార్చి 28: మండలంలోని కేతేపల్లి గ్రామ కార్యదర్శి హరిత శాగాపూర్ తండాకు బదిలీ అయ్యారు. శాగాపూర్ తండాలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పరశురాముడు కేతేపల్లి గ్రామానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విష్ణు తోపాటు పలువురు గ్రామస్తులు ఇరువురు పంచాయతీ కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

నలుగురిపై కేసు నమోదు

ఉండవెల్లి, మార్చి 28: మహిళను అసభ్య పదజాలంతో ధూషించిన నలుగురిపై గురువారం కేసు నమోదు చేసిననట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ఉండవెల్లికి చెందిన వడ్డె రేణుకను భర్త సురేశ్, బావ రాజశేఖర్, మామ లక్ష్మన్న, తోడికోడలు రేణుక తీవ్ర అసభ్యపదజాలంతో తిడుతూ మానసి కంగా, శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వడ్డే రేణుక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలు

కొత్తకోట, మార్చి 28 : మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసిన యువకుడిని కొత్తకోట పోలీసులు జైలుకు పంపించారు. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం మండలంలోని నాటవెల్లికి చెందిన బాలికను వనపర్తి మండలం సవాయిగుడెంకు చెందిన రాజ్‌కుమార్ కొంతకాలంగా ప్రేమిస్తున్నానని.. నువ్వు లేకపోతే చనిపోతానంటూ భయపెడుతూ మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి నేరస్తుడిని పట్టుకుని విచారించి కోర్టులో హాజరు పర్చగా జడ్జి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

వడ దెబ్బతో మహిళ మృతి

గోపాల్‌పేట, మార్చి 28 : వడదెబ్బతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని పొల్కెపహాడ్ గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు.. పొల్కెపహాడ్ గ్రామానికి చెందిన గువ్వల బంగారమ్మ (44) భర్త గువ్వల స్వామితో కలిసి ఈనెల 26న గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్లింది. ఎండకు వడదెబ్బ తగలడంతో వాతులు చేసుకోవడంతో ఆమెను 27న బుధవారం చికిత్స కోసం వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ ఆమె గురువారం మృతి చెందింది. భర్త స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలుకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

వాహన తనిఖీలో డబ్బులు సీజ్

గోపాల్‌పేట, మార్చి 28: మండలంలోని బుద్ధారం గండి చెక్ పోస్టు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.లక్షా 50 వేలు డబ్బులు లభించడంతో పోలీసులు డబ్బులు సీజ్ చేశారు. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు.. హైదరాబాద్ రాంకోటికి చెందిన విరసత్ అలీ గురువారం హైదరాబాద్ నుంచి కారులో వనపర్తి వస్తుండగా బుద్ధారం గండి చెక్ పోస్టు వద్ద పోలీసులు కారు తనిఖీ చేశారు. తనిఖీలో అతడి వద్ద నుంచి రూ.లక్షా 50 వేల నగదు లభించాయి. డబ్బులు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

బొలేరో బోల్తా

- ఎనిమిదిమందికి గాయాలు
- పెండ్లికి వెళ్తుండగా ప్రమాదం

పెబ్బేరు, మార్చి 28 : పెండ్లికి వెళ్తుండగా బొలేరో బోల్తాపడి ఎనిమిదిమందికి గాయాలైన ఘటన శ్రీరంగాపూర్ సమీపంలో చోటుచేసుకున్నది. ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. నాగసానిపల్లెకు చెందిన కొందరు గురువారం పుల్గరచర్లలో జరుగుతున్న పెండ్లికి హాజరయ్యేందుకు బొలెరోలో బయలుదేరారు. కాగా డ్రైవర్ అజాగ్రత్త కారణంగా వాహనం బోల్తా పడి ఆంజనేయులు, సాయమ్మ, సాయి తేజ, చిన్నబీసన్న, చిన్నమ్మ, చిట్టెమ్మ, శంకరమ్మ, చెన్నమ్మలకు గాయాలయ్యాయి. వారిని వెంటనే 108లో వనపర్తి దవాఖానకు తరలించగా, అందులో ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పరారీలో ఉన్నాడని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

క్షతగాత్రులను దవాఖానకు తరలిస్తున్న దృశ్యం

రూ.94,700 నగదు పట్టివేత

ఉండవెల్లి, మార్చి 28: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎలాంటి ధృవపత్రాలు లేకుండా వెంట తీసుకెళ్తున్న నగదును సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. కర్నూల్ జిల్లా ఎల్కూర్ బంగ్లాకు చెందిన బోయ శివకుమార్ కారులో తెల్లవారుజామున టీ తాగేందుకు కర్నూలు నుంచి టోల్‌గేట్ వద్దకు వచ్చాడు. కారును తనిఖీ చేయగా.. శ్రీనివాస్ వద్ద రూ.94700 నగదు ఉన్నట్లు గుర్తించిన చెక్‌పోస్ట్ అధికారులు జిల్లా అధికారులకు అప్పగించారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా మోహన్‌కుమార్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బాలనాగయ్య

వనపర్తి టౌన్, మార్చి 28 : వనపర్తి జిల్లా న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు పూర్తయ్యిందని ఎన్నికల అధికారులు ఉత్తరయ్య, రఘు, ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యాయవాదుల సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా సి.మోహన్‌కుమార్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బాలనాగయ్య, మహిళా ప్రతినిధిగా ఎం.శ్రీదేవి గెలిచారన్నారు. పోటీ లేకపోవడంతో ఉపాధ్యక్షులుగా డి.కృష్ణయ్య, జె.బ్రహ్మయ్యచారి, సహాయ కార్యదర్శిగా పి.శంకర్, కోశాధికారిగా ఆంజనేయులు, క్రీడల అధికారిగా ఎన్.రాంధూళి, గ్రంథాలయ కార్యదర్శిగా ఎం.కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎన్.రాజు, రియాజ్ అహ్మద్, ఎన్.త్రినాథ్, ఎన్.తిరుపతయ్య, డి.వేదవ్యాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఏప్రిల్ 1న నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

గద్వాల బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

గద్వాల అర్బన్, మార్చి 28 : గద్వాల బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎండీ ఖాజా మైనుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కొండాపూర్ షఫీవుల్లా, కోశాధికారిగా ఆనంద్‌రావు, జాయింట్ సెక్రటరీగా రాజు, స్పోర్ట్స్ సెక్రటరీగా సురేశ్ గౌడ్, లైబ్రరీ సెక్రటరీగా రామకృష్ణ, మహిళా ప్రతినిధిగా వరలక్ష్మీదేవి, సభ్యులుగా నారాయణ రెడ్డి, దామోదర్, ప్రభాకర్, వెంకట్రామిరెడ్డి, నర్సింహులు, శ్రీనిత పూజారి, మహ్మద్ సిరాజ్ ఆహ్మద్‌లు ఎంపికయ్యారు. అధ్యక్ష స్థానానికి రఘురామిరెడ్డి విజయ్ మోహన్‌రెడ్డిపై 26ఓట్లు, ప్రధాన కార్యదర్శి స్థానానికి కొండాపూర్ షఫీవుల్లా జయసింహారెడ్డిపై 13ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మిగతా అభ్యర్థులంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను బార్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

వనపర్తి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

లారీని ఢీకొన్న కారు: ఒకరికి గాయాలు

ఉండవెల్లి మార్చి 28: ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి కారు ఢీకొనడంతో ఒకరికి గాయాలైన ఘటన గురువారం అలంపూర్ చౌరస్తా సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం..

ప్రమాదంలో గాయపడిననసా జన్య

హైదరాబాద్ నుంచి అనంతపూర్‌కు మణిధర్, భార్య సౌజన్య, ఇద్దరు పిల్లలు, మరో బంధువుతో కలిసి కారులో వెళ్తున్నారు. ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తా ఫ్లైఓవర్ వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న లారీ స్లోవే నుంచి స్పీడ్‌వేకు రావడంతో వెనకాలే వస్తున్న కారు ఢీకొన్నది. దీంతో కారులో ఉన్న మణిధర్‌కు స్వల్ప గాయాలు, సౌజన్యకు తలకు గాయం కావడంతో పాటు ఎడమకాలు విరిగింది. గమనించిన స్థానికులు 108లో కర్నూల్ దవాఖానకు తరలించారు. ఈ విషయమై ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

బాలలర క్షణపైఅ వగాహనఉ ండాలి

- జడ్జి ఉదయ్ నాయక్, అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్

గద్వాల అర్బన్, మార్చి 28 : బాలల రక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి ఉదయ్ నాయక్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల న్యాయ సంరక్షణ , భద్రతా చట్టం 2015, బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డేవిడ్ రాజు, సుధారాణి, మహదేవుడు, జయభారతి, శైలజ, కాంతమ్మ, శ్వేత, రవిబాబు, నర్సింహ, హేమలత, కమలాదేవి, సుజాత తదితరులు ఉన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, మార్చి 28 : రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గురువారం బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేశ్‌కుమార్ బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్యవివాహ చట్టం, బాలలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టం, బాల కార్మికుల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, యువత మాదకద్రవ్యాలు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందజేస్తున్న అత్యవసర సేవల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1